# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) మంగళవారం16జూలై 2024 పేజీలు : 12

Digital Edition


## బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్...



**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::**

భారాసకు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి కాంగ్రెస్లో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకొన్నారు. ఆయనతోపాటు జహీరాబాద్ భారాస ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కూడా హస్తం గూటికి చేరారు. మహిపాల్రెడ్డి 2014 నుంచి వరుసగా మూడుసార్లు భారాస నుంచి గెలుపొందారు. ఇప్పటికే భారాస నుంచి కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్రెడ్డి, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, కాలేరు యాదయ్య, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, సంజయ్, కృష్ణమోహన్రెడ్డి కాంగ్రెస్లో చేరారు. మరికొందరు ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ నుంచి పలువురు త్వరలో కాంగ్రెస్లో చేరనున్నట్టు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

## భూకబ్జా చేయాలంటే భయపడాలి

### ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**

గత ప్రభుత్వం ఐదేళ్లలో సహజ వనరులను దోపిడీ చేశారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. భూములు, ఖనిజాలు, అటవీ సంపదను దోచేశారని చెప్పారు. గత ప్రభుత్వ భూదందాలు, సహజవనరుల దోపిడీపై చంద్రబాబు సోమవారం శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. భవిష్యత్తులో భూకబ్జా చేయాలంటే భయపడేలా చేస్తామని హెచ్చరించారు. భూములు, ఆస్తులు కబ్జాలకు గురైతే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. గుజరాత్లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ఇక్కడా తెస్తామన్నారు.




## బీసీ రిజర్వేషన్ల పెంపు పై కార్యాచరణ ప్రణాళిక

### పంచాయతీ ఎన్నికలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంచాయతీల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల పెంపుపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. గత పంచాయతీ ఎన్నికల అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే కుల గణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. కర్ణాటకలో 2015 లో, బిహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కుల గణన చేసిన వివరాలు ఇంకా బయటపెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కుల గణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉందని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కుల గణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని అధికారులు వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర మాజీ మంత్రి కె.జానారెడ్డి, బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రిజర్వేషన్ల పెంపు సాధ్యాసాధ్యాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికల వరకు అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన కేసులు, వాటి తీర్పులు, పర్యవసానాలను మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు ఇప్పటి వరకు అనుసరించిన విధానాలపై కాల క్రమ పట్టిక రూపొందించాలని, ఏవైనా సందేహాలు వస్తే మాజీ మంత్రి జానారెడ్డితో పాటు పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వకేట్ జనరల్ తో చర్చించాలని సూచించారు. మిగతా రాష్ట్రాలు రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న విషయాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. త్వరగా ఆయా అంశాలపై నివేదిక రూపొందిస్తే శాసనసభ సమావేశాలకు ముందే మారోసారి సమావేశమై ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని తీసుకువస్తా



### స్పందించిన ఆంధ్రప్రదేశ్ మంత్రి లోకేష్

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**

బతుకుదెరువు కోసం దేశం కాని దేశం వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్న తెలుగు కార్మికుడి ఆవేదన మంత్రి లోకేష్ వరకూ చేరుకుంది. కువైట్‌లో వేధింపులకు గురవుతూ తనకు సాయం చేయకపోతే చావే దిక్కంటూ తెలుగు కార్మికుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోపై మంత్రి లోకేశ్ స్పందించారు. వీడియోలోని వ్యక్తిని గుర్తించామని తెలుగుదేశం ఎన్?ఆర్?ఐ బృందం ఆయన సేవ్ చేస్తుందని మంత్రి తెలిపారు. కేంద్ర సహకారంతో బాధితున్ని రాష్ట్రానికి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అయితే అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం చింతపర్తికి చెందిన శివ ఉపాధి కోసం కువైట్ వెళ్లాడు. రాయచోటికి చెందిన ఏజెంట్ ద్వారా నెల రోజుల క్రితం కువైట్ కి వెళ్లాడు. తనకు చెప్పింది ఒక పని.. కాని కువైట్ వెళ్లాక దుర్భర జీవితం గుడుపుతున్నాని చెప్పాడు. ఏడారిలో వదిలేసి తీవ్రంగా వేదిస్తున్నారని శివ ఏడుస్తూ వీడియో రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.

కువైట్ లో శివ పడుతున్న కష్టాలు చూసిన ఆయన భార్య పిల్లలు కన్నీటి పర్యంతం అవుతున్నారు. దయచేసి తన తండ్రిని తిరిగి ఇండియాకు తీసుకొని రావాలని పిల్లలు వేడుకుంటున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. ఇక కువైట్ కు వెళ్లేందుకు చేసిన అప్పులుండగా.. భర్త శివను ఎలా రప్పించాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు శివ కుటుంబ సభ్యులు. శివ ఆవేదనపై స్పందించిన లోకేశ్- బాధితుడిని రాష్ట్రానికి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేంద్ర యాదవ్ తెలిపారు. ఆప్‌తో కాంగ్రెస్ పొత్తు లోక్‌సభ ఎన్నికల వరకే పరిమితమని స్పష్టం చేశారు. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఢిల్లీలో కరెంటు చార్జీలను తగ్గించాలని తాము కోరుతున్నామని, ప్రభుత్వం తమ డిమాండ్లకు తలొగ్గని పక్షంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## బెంగళూర్ పోలీసులు కీలక నిర్ణయం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

బెంగళూర్ పోలీసులు కీలక నిర్ణయంతీసుకున్నారు. ఇకపై వాహనదారులు రెడ్ సిగ్నల్ దాటినా ఫైన్ ఉండదని స్పష్టం చేశారు. అందుకు స్పష్టమైన కారణం ఉంది. అంబులెన్స్కు దారి ఇచ్చే సమయంలో సిగ్నల్ దాటినా పరిగణలోకి తీసుకోరట. ఒకవేళ మీ వెహికిల్కు ఫైన్ పడినా మినహాయింపు ఇస్తామని స్పష్టం చేశారు.



# జిహెచ్ఎంసి అధికారులపై ఆగ్రహించిన శ్రీరాములు అందెల

గ్రేటర్ పరిధిలో ఎక్కడ చూసినా చెత్తనే - శ్రీరాములు అందెల

బస్తీ బాట చేసిన - శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై15 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్లోని ఎన్టీఆర్ నగర్లో బస్తి బాట చేశారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్

ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరం మొత్తం చెత్తతో మునిగి తేలుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడున్న డివిజన్లను పట్టించుకోకుండా మళ్ళీ కొత్త మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో కలపడం సిగ్గుచేటు అన్నారు. హైదరాబాదులో పెరుగుతున్న కాలుష్యం నివారించడం పై చర్యలు చేపట్టి ప్రజలకు మేలు చేయాలని, అలాగే అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి రాధా ధీరజ్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు ముంత రాములు యాదవ్, వెంకట్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, మహిళా నాయకులు కరుణ, సుమలత, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి బిజెపి నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# అమ్మ మాట. అంగన్వాడి బాట

## వేములకొండ.3.లో బడిబాట కార్యక్రమం

వలిగొండ జులై 15 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని వేములకొండ. గ్రామంలో. సోమవారం అమ్మబాట అంగన్వాడి బాట అనే కార్యక్రమం అంగన్వాడి సెంటర్ 3.లో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అంగన్వాడి టీచర్ పి సువర్ణ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల గురించి వివరించడం జరిగింది. అలాగే రెండున్నర సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపాలని టీచర్లకు సహకరించాలని ఆమె అన్నారు బడి బందు చేసి బయట ఉన్న పిల్లలను బడిలోకి వచ్చేటట్లు మాట్లాడి ఆరు సంవత్సరాల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు అలాగే అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆగమ్మ వెంకటేశ్వరమ్మ ఎ.ఎం.పి.హెచ్. వినోద సుస్మిత ఆశాలు కృష్ణవేణి సూర్య కల.బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు




# స్నేహితురాలుకుటుంబానికి 40 వేల రూపాయలఆర్థిక సాయంఅందజేత.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

మండలంలోని పిట్టలగూడెం గ్రామం లో ఇటీవలే అనారోగ్యం తో మరణించిన కట్ట ఇస్తారు. వారి కుటుంబానికి కట్ట. సైదమ్మ 10 %ష్ట్ర% క్లాసుమేట్స్ 2005-2006 బ్యాచ్ 40,000 రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమం లో గోవర్ధన్, యాలాద్రి,అంజి , వేణు, కృష్ణ, సత్యనారాయణ, శేఖర్, నగేష్, సైదులు రమేష్, శివకృష్ణ సులోచన, కళావతి , జగతి, అలివేలు ఇస్తారు కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్రిజ్ వితరణ...

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర మండలంమాటూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి స్థల దాతలు,బెంగళూరు వాస్తవ్యులు వేమిరెడ్డి వెంకటరెడ్డి-శివదేవి దంపతులు ఇటీవల ఆసుపత్రిని పరిశీలించటానికి వచ్చినప్పుడు డాక్టర్ వీరబాబు ఆస్పత్రిలో మందులు నిల్వ చేసుకోవడానికి ఫ్రిజ్ అవసరం ఉందని అడగగా వారు 25 వేల రూపాయల విలువచేసే ఫ్రిజ్ ను ప్రభుత్వ ఆసుపత్రికి గ్రామస్తులు, ఆసుపత్రి సిబ్బంది సమక్షంలో వితరణగా అందజేసినారు..



# అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు జూనియర్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలి- యం ఆర్ పి ఎస్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

నల్గొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాదికారిబి. దస్రూనాయక్ కి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందిఅనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ఐఐటీ,నీట్ పేరుతో అక్రమంగా ఫీజులను వసూలు చేస్తూ అర్హత లేని అధ్యాపకులచే బోధన చేయిస్తూ ఉన్న కళాశాలలను మరియు అడ్మిషన్ పేరుతో వెయ్యి రూపాయల నుండి 5వేల వరకు వసూలు చేస్తున్న కళాశాలలను ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నటువంటి కళాశాలలను మరియు కనీస మౌలిక వసతులు లేకుండా వసతి గృహాలలో ( హాస్టళ్లకు అనుమతి ) లేకుండా నిబంధనలను తుంగలో తొక్కి వందలాది మంది విద్యార్థిని విద్యార్థులను హాస్టళ్లలో చేర్చుకుని నడిపిస్తున్నటువంటి ప్రైవేట్ కళాశాలల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో యం ఆర్ పి ఎస్, యం యస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు,నల్గొండ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లారాష్ట్రంలో సంచలనం సృష్టించిన అశ్వారావుపేట కానిస్టేబుల్ ఆత్మహత్యభద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం ఎస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన సీఐ జితేందర్ రెడ్డితో పాటు, నలుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఉత్తర్వులు జారీ చేశారు. సీఐ, కానిస్టేబుళ్లు వేధింపులు గురి చేస్తున్నారంటూ, గడ్డి మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎస్ఐ మరణించిన విషయం తెలిసిందే. అటు సీఐ, కానిస్టేబుళ్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.



# ఆరు గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల మండల కేంద్రంలోని కామ్రేడ్ డీవీకే భవన్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు పాలెం చుక్కయ్య అధ్యక్షతననిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకుడు దాసరి సాయన్న మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని అర్హులైన పేదలకు ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ వాగ్దానం ప్రకారం పెన్షన్లు పెంచి అర్హులైన వారందరికీ ఇవ్వాలని రైతాంగ రుణాలను రద్దు చేయడంతో పాటు వారికి కొత్త రుణాలు ఇవ్వాలని పంటల భీమా పథకం జూలై ఆగస్టు నెలలోనే అమలు చేయాలని వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అలానే కవులు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ధరణి సమస్యలను తక్షణమే పూర్తిగా పరిష్కరించాలని వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన 12 వేల రూపాయల ఆసరా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని నిర్మాణరంగా కార్మికులు ఇతర అసంఘటిత రంగ కార్మికులకు కూడా ఆసరా పథకాన్ని అమలు చేయాలని స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నిరుద్యోగ కాళీ పై శ్వేత పత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని పోడు సాగుదారులందరికీ పట్టాలు సాగు హక్కులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కై జూలై 22న తహసిల్దార్ ఆఫీస్ ల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని జూలై 29న కలెక్టరేట్స్ ముందు జరగనున్న ప్రదర్శనలు ధర్నాలను జయప్రదం చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు సానుభూతిపరులకు మండల ప్రజానీకానికి పిలుపునిచ్చారు అనంతరం సంబంధిత కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది.



# మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం చేసిన జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్

## మానవత్వం చాటుకుని ఆర్థిక సాయం చేసిన ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కల్వకోలు జంగయ్య కుమారుడు కల్వకోలు మహేష్ మృతి చెందిన విషయాన్ని ఎంపీపీ తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000/-సహాయము అందజేశారు మరియు తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ 2000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్, మోహన్ రెడ్డి, మీసాల మధు,పసుల మల్లేష్, పబ్బతి మల్లేష్, మీసాల మహేష్, లక్ష్మయ్య, మల్లయ్య, పెంటయ్య, శ్రీను, నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.



# లింగ నిర్ధారణ చేసి అబార్షన్లకు పాల్పడుతున్న హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



హుజురాబాద్ జమ్మికుంట పట్టణాలలో ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ చేసి యదేచ్ఛగా బ్రూణ హత్యలకు పాల్పడుతున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకుని బ్రూణ హత్యలకు సహకరిస్తున్న వైద్యులను గుర్తించి వారి గుర్తింపును రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ పర్లపల్లి నాగరాజులు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ జమ్మికుంట ప్రాంతంలో విచ్చలవిడిగా వెలిసినటువంటి ఆసుపత్రులపై అదేవిధంగా స్కానింగ్ సెంటర్లు ల్యాబ్ ల పై చర్యలు తీసుకోని పేద ప్రజల వైద్య అవసరాలను ఆసరాగా చేసుకుని స్కానింగ్ లు పరీక్షల పేరిట వేలాది రూపాయలు దండుకుంటూ వైద్యాన్ని వ్యాపారం చేస్తున్నారు ఇట్టి ఆసుపత్రులకు సంబంధించినటువంటి వారికి సంబంధించిన మెడికల్ షాప్ లలోనే మందులు తీసుకోవాలని సూచిస్తూ మెడికల్ మాఫియా కొనసాగిస్తున్నారు గతంలో సైతం లింగనిర్ధారణ పరీక్షలు చేసి పట్టుబడిన ఆసుపత్రులపై నామమాత్రపు చర్యలు తీసుకోవడం వల్లనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయి కావున ఇట్టి హాస్పటల్ లను గుర్తించి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నటువంటి సదరు ఆసుపత్రులపై స్కానింగ్ సెంటర్ లపై మెడికల్ షాప్ లపై శాఖా పరమైన చర్యలు తీసుకొవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ కమటం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి



ఐ .ఏ .యూ. వై. ఎస్ . ఏ ఆధ్వర్యంలో

భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలోని స్వామి రామానంద తీర్థ సహకార( ఎస్ . ఆర్ . టీ .) జూనియర్ కళాశాలలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తిరుమల రుషి, భాష ,వంశీకృష్ణ, లతోపాటు కళాశాల ప్రిన్సిపాల్ ఎదులాపురం మొగిలి అధ్యాపకులు విద్యార్థుల పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగం,భూకబ్జాలపై విచారణ

**- విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ డీజీపీకి మంత్రి పొన్నం లేఖ**

**- ప్రెస్ మీట్ లో జమ్మికుంట కాంగ్రెస్ కౌన్సిలర్ల వెల్లడి**

**- మహిళా సంఘ భవనానికి కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు**

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అన్యాక్రాంతమైన భూములు, నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలని విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ డీజీపీకి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాసినట్టు కాంగ్రెస్ కౌన్సిలర్లు తెలిపారు. సోమవారం 23వ వార్డు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య మోత్కులగూడెంలోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వార్డులు ఇతర అభివృద్ధి పనుల కోసం ఇటీవల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు అందరం కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసినట్టు వివరించారు. నిధుల మంజూరుకు మంత్రి హామీ ఇచ్చినట్టు స్పష్టం చేశారు. మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల నిమిత్తం త్వరలో కౌన్సిలర్ అందరం కలిసి సమావేశం కానున్నట్లు వెల్లడించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో జరిగిన నిధుల దుర్వినియోగం, ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం విషయమై మంత్రి ప్రభాకర్ కు వినతి పత్రం సమర్పించినట్టు పేర్కొన్నారు. జీవో నంబర్ 58, 59 లతో ప్రభుత్వ భూములలో జరిగిన అక్రమ నిర్మాణాలపై విచారణకు ఆదేశించాలని కోరగా, మంత్రి వెంటనే స్పందించారు. సర్వే నంబర్లు 642, 652, 629, 887లలో జరిగిన అక్రమ నిర్మాణాల పైన ఎంక్వయిరీ చేయాలని కోరినట్టు చెప్పారు. మహిళా సంఘ భవనానికి కేటాయించిన స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు, అనుమతి లేని నిర్మాణాలు, అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూముల విషయమై మంత్రి సీరియస్ గా స్పందించినట్టు పేర్కొన్నారు. మరో యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ పరిధిలో అర్హులైన నిరుపేదలకు భూమి ఇచ్చే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఏ అవసరమున్నా కౌన్సిలర్లను కలవాలని సూచించారు. గతంలో జరిగిన భూమి కబ్జాలపై కాంగ్రెస్ కౌన్సిలర్లు అందరం మంత్రి ప్రభాకర్ కు వినతిపత్రం ఇచ్చినట్టు వెల్లడించారు. జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్దనున్న పాత కూరగాయల మార్కెట్ పునర్ ప్రారంభించడానికి కాంగ్రెస్ కౌన్సిలర్లు అందరం కలిసి తీర్మానం చేయగా, మంత్రి ప్రభాకర్ చొరవతో ప్రజల సహాయ సహకారాలతో త్వరలో ప్రారంభించినున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు బొంగొని వీరన్న, రావి కంటి రాజు, పిట్టల శ్వేత రమేష్ , దేశినీ రాధా సదానందం, జి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్ లు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుచేటు.

## గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్త సురేందర్.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు జులై 15: భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ని, బీజేవైఎం జిల్లా నాయకులను అర్థ రాత్రి 12 గంటలకు అక్రమ అరెస్టులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగానికి లోబడి శాంతి యుతంగా ధర్నా నిరసన కార్యక్రమాలు చేసే హక్కు, మాకు లేదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని చదవాలని అన్నారు .రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని హేళన చేసే విధంగా చూపించడం కాదని అన్నారు .రాజ్యాంగంలో షెడ్యూల్ ను ప్రాథమిక హక్కులను ఆర్టికల్స్ మొత్తాన్ని చదవాలని అన్నారు. రాజ్యాంగాన్ని పట్టుకున్నంత మాత్రాన రాజ్యాంగంపై అవగాహన ఉండదని అన్నారు. రాజ్యాంగాన్ని చదివి అవగాహన చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు .అక్రమ అరెస్టులకు చేసి భారతీయ జనతా పార్టీని కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయలేరని అన్నారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన నిరుద్యోగుల పట్ల, తెలంగాణ ప్రజల సమస్యల పట్ల భారతీయ జనతా పార్టీ అనుక్షణం కొట్లాడుతూ ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు ధర్నాలు, రాస్తారోకోలు చేయవచ్చని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు చేటని అన్నారు. నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధంగానే, ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు .స్థానిక మంత్రి వర్యులు కూడా అక్రమ అరెస్టులను చేయకుండా, నిర్మూలించాలని ప్రజల కోసం చేస్తున్న ఏ రాజకీయ పార్టీ అయినా కూడా ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి ఎవరు అయినా కూడా, గొంతు విప్పే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని అన్నారు .ఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా అధ్యక్షులు రాయించు నాగరాజు, జిల్లా నాయకులు ఎల్కతుర్తి శివ, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెపు ప్రవీణ్, జిల్లా కార్యదర్శి ఇనుముల మహేష్, బోగిరి రాకేష్ , ఇరుసవట్ల నాగ సాయి, నూనెటి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కొరత విద్యాబోధన కరువు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// చర్ల //

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కుర్నపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడుగురు ఉపాధ్యాయులు బోధించాల్సి ఉండగా ప్రస్తుతం ముగ్గురే ఉన్నారు. విషయం తెలుసుకున్న తల్లితండ్రులు ఇలాగైతే తమ పిల్లలు విద్యకు దూరం అవుతారనే ఆందోళనలో 21 మంది విద్యార్థుల టీసీలు తీసుకుని పట్టణం బాట పట్టారు.మరికొంతమంది విద్యార్థులు అదే బాట పట్టనున్నట్లు తెలుస్తోంది ఏడవ తరగతిలో 9 మంది విద్యార్థులు ఉండగా ఎనిమిది మంది టీసీలు తీసుకోవడం గమనార్హం ఈ సందర్భంగా కోరం. రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ ఉన్న ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు సరిగా భోదించడం లేదని టైం కి రావడం లేదని ఉన్న ఊరిలో పాఠశాలను వదిలి వేరే ప్రాంతానికి వెళ్లి చదువుకొనె పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.



# మానవాళి మనుగడకు చెట్లు చాలా అవసరం ::

## రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 15: వనమ హెూత్సవం కార్యక్రమంలో

జిల్లా వ్యాప్తంగా, 13 లక్షల 45 వేల మొక్కలు నాటే లక్ష్యం నిర్ణయించారని, ప్రజాప్రతి నిధులు, అధికారులు సమన్వ యంతో ప్రజలను భాగస్వా మ్యులను చేసి లక్ష్యాన్ని సాధించాలని రాష్ట్ర పంచా యతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.సోమవారం ములుగు మండలంలోని, ఇంచర్ల ఎర్ర గట్టమ్మ వద్ద, 63 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గట్టమ్మ ఏకో పార్క్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క 75 వ వన మహెూత్సవం కార్యక్రమములో భాగంగా, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి షభరిష్, సీసీఎఫ్ ప్రభాకర్ ఐ ఎఫ్ ఎస్ లతో కలిసి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 75 వ వన మహెూ త్సవం కార్యక్రమంలో, అందరం మన వంతుగా ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని, ప్రభుత్వ ఖాళీ స్థలాలలో అధికారులు ప్రజా ప్రనిధులు కలిసి చెట్లు నాటే కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని అన్నారు.వన మహెూత్సవంలో విరివిరిగా మొక్కలు నాటి పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. నాటిన మొక్కలకు ట్రీ గార్డ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోని మొక్కలను సంరక్షించాలని పేర్కొన్నారు. ప్రజల కోసం ఇంచర్ల గ్రామ సమీపంలోని ఎర్ర గట్టమ్మ వద్ద అర్బన్ పార్క్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అడవి చాలామందికి ఆకలి తీర్చే ఆదాయ కేంద్రమని అన్నారు. సగటు మానవ జీవితం అటవీ పై ఆధారపడుతుందని , పిల్లల మనసు ఎంత స్వచ్ఛంగా ఉంటుందో, అంతటి స్వచ్ఛ మైన ఆహారాన్ని అటవీ నుంచి పొందవచ్చని తెలిపారు. మానవ సమాజం అటవీ ప్రాంతాలలో జీవనం కొనసాగించి నాగరికత వైపు అడుగులు వేసిందని, అడవులను కాపాడుకోవడం ద్వారా మానవాళి మనుగడను అనేక సంవత్సరాలు పెంపొందించుకోవచ్చని అన్నారు. కొన్ని దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో ఎంత అటవీ ప్రాంతం ఉంది వాటి ద్వారా స్థానిక ప్రజలు ఎలాంటి ప్రయోజనాలు పొందారు అనే అంశాలపై అక్కడి నివసించే వృద్ధులతో వివరాలు సేకరించి కథల రూపంలో పాఠశాల విద్యార్థులకు అందిస్తే వారికి అడవుల వల్ల ఇలాంటి ప్రయోజనాలు చేకూరుతాయో సులభంగా అర్థమవుతుందని ఇలాంటి నూతన ప్రణాళికలను రూపొందించాలని అటవీ శాఖ అధికారులకు సూచించారు. " మొక్కతో – మొక్కులు చెల్లిస్తాం" అనే నూతన విధానాన్ని అమలు తీసుకు రావాలని, ముఖ్యంగా మేడారం ప్రాంతంలో వనదేవత దర్శనం కోసం అనేకమంది భక్తులు వస్తున్నారని, కానీ అటవీ ప్రాంతంలో కొలువైన వన దేవతలుగా ప్రసిద్ధి చెందిన ఇక్కడి ప్రాంతం మాత్రం అటవీ విస్తీర్ణాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి, ఇక్కడికి వచ్చే భక్తులతో" మొక్కతోమొక్కులు చెల్లిస్తాం అంటూ, వారితో మొక్కలు నాటించే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మా చిన్న తనంలో వన మహెూత్సవం గురించి పుస్తకాలలో ప్రత్యే కంగా చదువుకున్నామని, కానీ నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వనమోత్సవం కార్యక్రమంలో భాగస్వాములు అవడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ములుగు జిల్లా ఎక్కువ అటవీ విస్తీర్ణం కలిగి ఉందని, జిల్లాలో వనదేవతలు కొలువై ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా లో అన్ని వసతులతో కూడిన అద్భుత మైన పార్కును రూపొందించా లని అటవీ శాఖ అధికారులను కోరారు.ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే సామాజిక విలువలు, అడవుల వల్ల కలిగే లాభాలు, ఉపయో గాలు గురించి తెలుసుకోవాలని అన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వేసవికాలంలో ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదయాయని , ఉష్ణోగ్రతలు తగ్గించడానికి అడువుల పెంపకం ఒకటే మార్గమని ప్రతి ఒక్కరు అడవుల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని, మొక్కలను పెంచడంతో పాటు సంరక్షణ కూడా చూసుకో వాలని అన్నారు.సీసీఎఫ్ ప్రభాకర్ ఐ ఎఫ్ ఎస్ మాట్లాడుతూ అడవుల శాతాన్ని పెంచడమే లక్ష్యంగా వన మహెూత్సవం కార్యక్ర మాన్ని చేపట్టడం జరుగు తుందని, అడవులను నరికిన ఆక్రమించడానికి ప్రయత్నించిన కఠిన చర్యలు తప్పవని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా అడవుల సంరక్షణకు పాటుపడాలని కోరారు.అనంతరం జిల్లాలో వనమ హెూత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, షీల్డ్ లను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డిఎఫ్.ఓ రాహుల్ కిషన్ జాదవ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో బీసీ నాయకుల ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

హైదరాబాద్ లో గత 10 రోజుల నుండి జరుగుతున్న నిరుద్యోగుల ధర్నా కు మద్దతుగా సోమవారం రోజున హైదరాబాదుకు తరలివెళు న్న బి.సి. నాయకులను అరెస్టు చేసి రాయికల్ పోలీసు స్టేషన్ కు తరలించినారు. ఈ సందర్భంగా మండల మరియు పట్టణ అధ్యక్షులు సాయిరాజ్ గౌడ్ సామల సతీష్ నేత మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల నుండి ఎలాంటి ఉద్యోగాలు లేక యువత అల్లాడుతుంటే ఒక పక్క వయోపరిమితి దాటిపోతుందనే భయం, మరో పక్క %ణూజ% పెడతారో లేదో అనే భయంతో యువత గత 12 రోజులుగా నిరుద్యోగులు రోడ్ల పక్కన ధర్నాలు చేస్తుంటే... ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేకుండా పోయిందని నిరుద్యోగ విద్యార్థులపై లాఠీ చార్జి చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ, బి.సి, ఎస్సీ, ఎస్టీ ఓట్లతో గెలిచిన 6 నెలలు గడుస్తున్నా ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వకుండా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగులపై, %ణూజ% అభ్యర్థులపై లాఠీ చార్జి చేసి ఆపై అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని బిసి సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు .లేనిచో నిరుద్యోగ విద్యార్థులతో రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండారి సాయిరాజ్ గౌడ్ పట్టణ అధ్యక్షులు సామల సతీష్ నేత, యువజన సంఘం అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి ఇమ్మడి విజయ్ జగిత్యాల నియోజకవర్గ కన్వినర్ రంజిత్ బిసి మండల ఉపాధ్యక్షుడు నాగరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ధావన్ పల్లి గ్రామంలో ఘనంగా పీర్ల పండగ ముగింపు ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

: రాయికల్ మండలంలోని ధావన్ పల్లి గ్రామంలో పీర్ల పండగ ఘనంగా నిర్వహించారు తరతరాల నుంచి

ఆనవాయితీ గ గ్రామంలో పీర్ల పండుగను ఘనంగా జరుపుతారు పీర్ల పండుగ ముగింపు రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అదిలాబాద్ చుట్టుపక్కల జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు మొక్కలు తీర్చుకుంటూ ఉంటారు గ్రామం మొత్తం హిందువులే అయినా అందరూ కలిసికట్టుగా పీర్ల పండుగ జరుపుకోవడం వీరి ప్రత్యేకత ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ప్రోటోకాల్ పాటించలేదని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి నిరసన వ్యక్తం

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై15 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ కిల్లా మైసమ్మ ఆలయం దగ్గర చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన సబితా ఇంద్ర రెడ్డి. సబితాఇంద్రరెడ్డి అనుచరులను హాల్ లోకి అనుమతించని పోలీసులు. ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన వాళ్ళని స్టేజ్ పైకి పిలవడంపై సబితా ఆగ్రహం వ్యక్తం చేశారు చెక్కుల పంపిణీకి వచ్చి నేలపైనే కూర్చొని సబితా ఇంద్ర రెడ్డి నిరసన వ్యక్తం చేశారుబిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాటతో టెన్షన్ వాతావరణం నెలకొన్నదిబిఆర్ఎస్ కార్యకర్తలు జై సబితమ్మ అంటూ నినాదాలు చేశారుమరోవైపు కాంగ్రెస్ కార్యకర్తలు జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు పోలీసుల జోక్యంతో కార్యకర్తలను అక్కడి నుండి పంపడం జరిగిందిసబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... చెక్కుల పంపిణీకి పిలిచి ప్రోటోకాల్ పాటించడం లేదంటూ.... లోకల్ లో ఉన్నటువంటి నాయకుల పైన తనను అడ్డుకున్నటువంటి పోలీసుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు



# ప్రభుత్వం పార్టీ మారినాక అభివృద్ధి గుర్తుకు వస్తుందా ?

## ఎమ్మెల్సీ విమర్శించే నైతిక హక్కు మీకు లేదు

## అభివృద్ధి చేసింది జీవన్ రెడ్డి

## ఫైర్ స్టేషన్ ను పంపించారు,డిగ్రీ కాలేజీ ని మూపించారు

## బి ఆర్ ఎస్ నాయకులవాఖ్యలు హాస్యాస్పందం



**ప్రజా గొంతుక న్యూస్ రాయికల్**

రాయికల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతు బిఆర్ ఎస్ ప్రభుత్వం పోయాక అధికార మత్తు దిగి ఇప్పుడు బి అర్ ఎస్ కౌన్సిలర్ లకు ,నాయకులకు అభివృద్ధి గుర్తుకు రావడం అత్యంత శోచనీయం అని ,డబుల్ బెడ్ రూమ్ లు ,మిషన్ భగిరథ లు ,నిష్ప్రయోజనంగా మారినాయి అని,డిగ్రీ కళాశాల మూత పడిగా ఫైర్ స్టేషన్ ను తరలించారని అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి పట్టణంలో పురపాలక సంఘం పన్నులు పెరిగినప్పుడు కూడ మీరు స్పందించలేదు, మేము వీటి కోసం ఉద్యమాలు చేశామని ఇయ్యాల్ల వచ్చి అడిగే మీకు ప్రశ్నించే నైతికత లేదని రాయికల్ పట్టణంలో రోడ్డు వెడల్పు జరుగుతున్నప్పుడు రెండు కోట్ల రూపాయలతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రోడ్డు, మురికి కాలువల నిర్మాణం చేసి అభివృద్ధి చేశారని అదే విధంగా బైపాస్ రోడ్డుకు టీఆరెస్ ప్రభుత్వం వచ్చిన కూడ తన నిధులలో కోటి యాభై లక్షల రూపాయలతో రోడ్డు వైడింగ్ చేపిస్తే మీరు ముస్తాబు చేసి మురుస్తున్నారని అన్నారు పట్టణంలో త్రివమైన నీటి కొరత ఉన్నప్పుడు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకపోగానే చెరువు కట్ట క్రింద బావిని తవ్వించి గాజులు పోయించి ఇయ్యాల్ల సగం పట్టణానికి నీళ్లు ఇస్తున్నారని ఇయ్యాల్ల నీటి కొరత తీర్చుటకు ప్రతి వార్డులు బోరులు వేయించారు అది రోజు మీకండ్లకు కనిపిస్తాలేదా హేద్దేవ చేశారుఒకటవ వార్డులో ప్రజల అభిష్టం మేరకు యాభై లక్షలతో రోడ్డు వేయించగా మధ్యలో ఆగిపోతే ఒక్కరోజు అయినా అడిగారా అని అది మీకు కండ్లు కనిపించలేదా ఇలా చెప్పుకుంటూ పోతే అయన అనేక గ్రామాలకు లింక్ రోడ్డులు వేయించారని ,ఇప్పుడు మీరు అంటున్న డబుల్ బెడ్ రూమ్ లు భూమి సేకరించేలా చర్యలు తీసుకున్న ఘనత ఆయనదే అని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,గ్యాస్ సబ్సిడీ కరెంట్ బిల్ మాపి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అని గుర్తు చేశారు డబుల్ బెడ్ రూమ్ ల గూర్చి బిఆర్ ఎస్ నాయకులు కంగారు పడవద్దని గతం ఇందిరమ్మ ఇండ్లు మేమె ఇచ్చామని మరల ఇండ్లు కూడ అర్హులకు మేమె ఇస్తామని పేరొన్నారు నియోజకవర్గ పునర్వవిభజన అంశంకు సమయం ఉంది నియోజకవర్గం మరీనా మారనున్న జీవన్ రెడ్డి ఎప్పడు రాయికల్ ప్రజల వైపే ఉంటారని గుర్తు చేశారు గత నాలుగు సంవత్సరాలుగా కాంగ్రెస్ కౌన్సిల్ మెంబర్ గా పురపాలక సంఘం లో నేను అడిగిన అభివృద్ధి ప్రశ్నలకు అప్పటి పాలకవర్గం స్పందించలేరని వాటికి ఒక్కరు సమాధానం చెప్పలేరని మీడియా అనుమతి ఉంటే నేను మాట్లాడిన ప్రతిదీ ప్రలకు తెలిసేది అని మ్యాకల అనురాధ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ ,కొయ్యడి మహిపాల్ రెడ్డి ,ఎద్దండి దివాకర్ రెడ్డి ,బాపురావు నర్సయ్య ,బత్తిని చిన్న భూమయ్య ,పొన్నం శ్రీకాంత్ గౌడ్ ,మొబిన్ ,షాకీర్ ,రాజేష్ సంతోష్ ,శివా తదితరులు పాల్గొన్నారు

# సిరిపురంలో అమ్మ మాట- అంగన్వాడీ బాట

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర ప్రాజెక్టు పరిధిలో మధిర సెక్టార్ టు సిరిపురం అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు చిన్నారులకు అమ్మ మాట– అంగన్ వాడి బాట అనే కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ శారద శాంతి ఏ సి డి పి ఓ వీరభద్రమ్మ సెక్టార్ సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమం ఈనెల 20వ తేదీ వరకు అంగన్వాడి సెంటర్లలో నిర్వహించనున్నారు. అందులో భాగంగా సిరిపురంలో జరిగిన అమ్మ మాట – అంగనవాడి బాట కార్యక్రమానికి వైరా నుండి సూపర్వైజర్లు మాలతి జాన్ బీ సరిత బోనకల్ నుండి సూపర్వైజర్ రమ సిరిపురం అంగన్వాడీ టీచర్ ఆయా పిల్ల తల్లులు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# దళితులకు ఇచ్చిన భూమి దళితులకే చెందాలి.

కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

భువనగిరి జులై 15 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గంగాపురం గ్రామ ఎస్సీ మాదిగ దళితులకు ఇచ్చిన భూమి దళితులకే చెందాలని సోమవారం భువనగిరి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.వేములకొండ మచ్చ గిరి గుట్ట లక్ష్మీ నరసింహా స్వామి గుట్ట సమీపంలో గంగాపురం శివారులో రెండు ఎకరాల భూమి ప్రభుత్వం సర్వేనెంబర్ 10 లో రెండు ఎకరాల భూమి 2005లో గంగపురం దళితులకు ప్లాట్లు గత ప్రభుత్వం ద్వారా ఇవ్వనైనది అప్పటినుండి దళితులు కొద్ది కొద్దిగా చదును చేసుకుంటూ బండరాళు ,, చెట్లు తీసుకుంటున్నారు ఆ క్రమంలో వెంకటాపురం గ్రామానికి చెందిన.బోడ సుదర్శన్. నా తమ్మునికి పట్టా అయిందని ఎవరికి తెలియకుండా జెసిబి పెట్టి చదును. చేస్తుండగా గంగాపురం దళితులు అక్కడికి వెళ్లి అడగగా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని దుర్భాసాలు ఆడినాడు నోటికొచ్చినంత బూతులు తిడుతుండగా స్థానిక ఎస్సై ,ఎమ్మార్వో లకు పిర్యాదు చేయగా అక్కడికి వచ్చి పనులు నిలిపివేయడం జరిగింది కావున మా దళితులకు న్యాయం చేయాలని కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వనైనది ఈ కార్యక్రమంలో దేశపాక కృష్ణస్వామి దేశపాక నరసింహస్వామి నరసింహ యాదయ్య భిక్షపతి భారతమ్మ ముత్తమ్మ పెంటయ్య ఊశయ్య స్వామి మమత మౌనిక లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటి సంరక్షించాలి

## -అల్లీపూర్ ప్రత్యేకాధికారి,తహశీల్దార్ ఎండి ఖయ్యూం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

తెలంగాణ వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలని అల్లీపూర్ ప్రత్యేకాధికారి,స్థానిక తహశీల్దార్ ఎండి ఖయ్యూం అన్నారు. సోమవారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఆవరణంలో ఎంపీడీవో బింగి చిరంజీవితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు,గురువులను పూజించినట్లే మొక్కలను కూడా పూజించాలని, పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడాలన్నారు.ఆస్తులు అంతస్తులు విజ్ఞానం కన్నా ప్రకృతి గొప్పదని, వాతావరణంలో వస్తున్న మార్పులను పరిగణలోకి తీసుకొని ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి,మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎంఎ మోఖీద్, ఉపాధి హామీ ఎపివో దివ్య,టెక్నికల్ అసిస్టెంట్ సిహెచ్.విజయ్, ఐకెపి సీసీలు,పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వైద్యుల శిరీష ముకుంద రెడ్డి మామయ్య రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు. ముకుంద రెడ్డి తండ్రి మృతికి గల కారణాలు ఆయనను అడిగి తెలుసుకున్నారు. అలాగే నియోజకవర్గంలోని జమ్మికుంట మండలంలో పలు గ్రామాలలో ఇటీవల వివిధ కారణలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు ఇరుమల్ల రాణి సురేందర్ రెడ్డి, ఎస్ పావని వెంకటేష్, సీనియర్ నాయకులు ఇంద్రసేనా రెడ్డి, మాజీ జడ్పిటిసి బిడిదం బక్కారెడ్డి, వైస్ ఎంపీపీ బి రమేష్, మాజీ ఎంపిటిసి లు, మాజీ సర్పంచ్ లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్త తదితరులు ఉన్నారు.



# ప్రజా పాలనలో ప్రజా నేతకు దక్కని గౌరవం.

ఓడిపోయి,మూడో స్థానంలో నిలిచిన అభ్యర్థి స్టేజ్ పైన!
ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన ఎమ్మెల్యే స్టేజ్ కింద!

అయిదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి,మూడు సార్లు మంత్రిగా సేవలందించిన
సీనియర్ మహిళా నాయకురాలికి “ప్రజాపాలన”లో దక్కే గౌరవం ఇదేనా? సబిత ఇంద్ర రెడ్డి

కాంగ్రెస్ పార్టీ తెచ్చిన “మార్పు” ఇదేనా? సబిత ఇంద్ర రెడ్డి

ప్రశ్నిస్తున్న మహేశ్వరం ప్రజలు





ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై15 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం , ఆర్కే పురం డివిజన్ ఖిలా మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగ చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ కు తూట్లు.అధికారిక కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు...ప్రజా బలంతో నెగ్గిన నేతకు దక్కని గౌరవం.స్థానిక ఎమ్మెల్యే,బీ ఆర్ ఎస్ నేతల నిరసనల మధ్యనే ప్రజాస్వామ్యన్నీ అపహాస్యం చేస్తూ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఎమ్మెల్యే,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కామెంట్స్.......ప్రభుత్వ అధికారిక కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు ఎలా వస్తారు...ఓడిపోయిన కూడా కాంగ్రెస్ నేతలతో కార్యక్రమాలు నిర్వహిస్తామని చట్టం తీసుకురండి.ప్రజాస్వామ్యములో గెలిచిన వ్యక్తులు అంటే గౌరవం లేకుండా రాజకీయ జెండాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నడిపిస్తున్నారని మండిపడ్డారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులకు సరైన గౌరవం,గుర్తింపు లభించింది.నేడు ఎన్నికల్లో ఓడి మూడో స్థానంలో నిలిచిన వారితో చెక్కులు పంపిణీ చేయిస్తారా..ఇదెక్కడి పద్ధతి.రాష్ట్రంలో అత్యాచారాలు,దోపిడి లు చేస్తుంటే ఈ ప్రభుత్వం కళ్లు మూసుకొని పాలన కొనసాగిస్తుందని ఆమె విమర్శించారు.నిరుద్యోగులంతా రోడ్డుపై కి వచ్చి ధర్నాలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి కనపడటం లేదని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధుల గౌరవించే సంస్కృతిని ఈ ప్రభుత్వం మర్చిపోతుందని, స్పీకర్ ఈ వ్యవస్థ ను గాడిలో పెట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై అసెంబ్లీలో ప్రశ్నిస్తాం .

# అంగన్వాడీ లో ఘనంగా అమ్మ మాట కార్యక్రమం

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

నేలకొండపల్లి మండలం కోరుట్ల గూడెం అంగన్వాడి సెంటర్ 2 లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ బచ్చలకూరి నిర్మల ఆధ్వర్యంలో ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు మోదుగు ఉమారాణి బచ్చలకూరి రజిత మోదుగు భవాని బచ్చలకూరి కవలమ్మ కనకం సుజాత తదితరులు పాల్గొన్నారు



# టీజీపీఏ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఎర్రుపాలెం మండల కేంద్రంలో గల ఎర్రుపాలెం ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా గత ఐదు సంవత్సరాలుగా పనిచేసి బదిలీపై నేలకొండపల్లి వెళ్తున్న మందడపు పద్మావతి-కృష్ణయ్య దంపతులను పేరెంట్స్ కమిటీ మరియు టీజీపీఏ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టిజిపిఏ జిల్లా ఇంచార్జ్ కోట లోకేశ్వరావు, జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు పొట్ట పెంజర చిట్టిబాబు ఉపాధ్యక్షులు గుడేటి బాబురావు కార్యదర్శి గ్యార వెంకటేశ్వరరావు కోశాధికారి సగుర్తి మోహన్ రావు సగుర్తి ముత్యాలరావు ఇనపనూరి నాగేశ్వరావు టీజిపిఏ సభ్యులు దర్శి కిరణ్ రావూరి వెంకటేశ్వరరావు నంద్రు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో నే గౌడన్నలకు సమున్నత గౌరవం..

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డిలకు ధన్యవాదాలు చెప్పిన వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్.

వనపర్తి : ప్రజా గొంతుక

కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌడన్నలకు సమున్నత గౌరవం దక్కుతుందని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లష్కర్ గూడ లో గౌడ సంఘానికి కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి గౌడ కులస్తులను గౌరవిస్తూ పలు మంత్రి , ఇతర క్యాబినెట్ పదవులే కాకుండా కార్పొరేషన్ పదవులు కూడా ఇస్తున్నామని చెప్పడం గర్వంగా ఉంటుందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రం లోని గౌడ కులస్తులకు గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. అంతేకాకుండా రియల్ ఎస్టేట్ వల్ల ఈత చెట్లు, తాటి చెట్లు ధ్వంసం కావడంతో గౌడ కులస్తులకు చేతి వృత్తి పని నిలిచిపోయిందని, దానికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములలో, గుట్టలలో ఈత చెట్లు పెంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించడం హర్షిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి జిల్లా గౌడ సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి సిఫారసుతో నాకు సీఎం వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. అంతేగాక గౌడ సంఘానికి ఇంత సహాయం చేస్తున్నందుకు వారి సేవలకు మేమంతా వారికి రుణపడి ఉంటామని ఆయన తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ గౌడు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# కె సి ఆర్ ది సంతర్పణ కాంగ్రెస్ ది కాలయాపన

## వాగ్దానాలు నెరవేర్చలేకపోతే క్షమాపణ చెప్పాలి........

**గంగవరంరామకృష్ణారెడ్డి**



వనపర్తి:ప్రజా గొంతుక

కెసిఆర్ విధానము సంతార్పణ అయితే, కాంగ్రెస్ విధానము కాలయాపన అని ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోతే ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగాపురం రామకృష్ణారెడ్డి అన్నారు. కె సి ఆర్ తెలంగాణను బంగారు తెలంగాణగామారుస్తాఅని చెప్పి తన పాలన సుస్థిరంగా ఉంచుకునే ప్రయత్నంలో సింహ భాగంలో ఉన్న రైతు కుటుంబాలకు ఏదో మేలు చేస్తున్నట్లుగా రైతుల పేరుతో అక్రమ లేఔట్లకు భూస్వాములకు వందల ఎకరాలు ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులకు మరియు తమ కార్యకర్తలకు లక్షల రూపాయల సైతం ప్రజాధనాన్ని సంతార్పణ చేశాడు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటిన ప్రజా అభిప్రాయ సేకరణ పేరుతో ప్రజలను మభ్యపెడుతుంది. పనికిమాలిన, చర్చల పేరుతో కార్యకర్తల హడావిడి తప్ప, మేధావులను, ప్రజా సంఘాలను, సంఘసంస్కర్తలను, విస్మరించి పిచ్చి ఆలోచనలతో, రాచరికంలో రాజులు కూడా అనుభవించనంత భోగ భాగ్యాలతో నేటి రాజకీయ నాయకులు పరిపాలన చేస్తున్నారని, కొత్త సీసాలో పాత సారాయి పాలన కొనసాగుతుందని విద్యావేత్తలు మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇకమీదటైనా షరతులు లేని రుణమాఫీ, నిజమైన రైతులకు,కౌలు రైతులకు, సకాలంలో పంట సాయం అందించాలని, ఎన్నికల సమయంలో వారు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచడం వీలుకాకుంటే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు.రాష్ట్రం ఆర్థికంగా దివాలా చెందకుండా రాజ్యాంగ విలువలను పాటించాలని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వంలో ఉన్నటువంటి అధికారులు ప్రజా ప్రతినిధులు కేవలము ప్రజల యొక్క సమస్యలను, వాటి పరిష్కారాల మార్గాలను, భవిష్యత్ ప్రణాళికలపై దృష్టి పెట్టాలని అంటే విద్య, వైద్యం, కూడు, గూడు, గుడ్డ వంటి వాటిపై ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని కానీ నేటి రాజకీయ నాయకులు, విచక్షణ రహితంగా, తమ కార్యకర్తలను రెచ్చగొట్టి అధికారం మన చేతిలో ఉంటే మనమేమైనా సాధించవచ్చు అనే అటువంటి భావన కలిగించి వ్యవస్థలను పాడుచేసి తమ పార్టీ వ్యవస్థను పటిష్టపరుచుకుంటున్నారే తప్ప నిజమైన ప్రజాపాల లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్‌నాయకులు



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గొట్లకొండ గ్రామ శివారు సూర్య తండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ,నేతావత్ రవి, కుమారుడు సూర్యం, అనారోగ్యంతో మరణించిన మృతుడి కుటుంబాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని ఆ భగవంతుడు కల్పించాలని కోరారు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడవారితోపాటు మండల కాంగ్రెస్, పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ , మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కున్సోత్ నైజాం, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ శంకర్, గొట్లకొండ ఎంపీటీసీ సరోజ శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు

### రికార్డు అసిస్టెంట్ ఆత్మహత్యకు కారకుడైన

# డిప్యూటీ తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలి

## ప్రవీణ్ కుటుంబానికి ఉద్యోగం కోటి రూపాయల నష్టపరిహారం అందజేయాలి

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల తహశీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా పని చేస్తున్న ప్రవీణ్ డిప్యూటీ తహశీల్దార్ వేధింపులు తట్టుకోలేక ఈ నెల 13న ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని పై అధికారులకు వేధింపులకు నిరసనగా సోమవారం సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం లోని పూర్వ వీఆర్ఏ నుండి రెగ్యురేషన్ లో ప్రమోషన్ పొందిన ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వీఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కో చైర్మన్ లక్ష్మల్ల.నరసింహ మౌర్య మాట్లాడుతూ ప్రవీణ్ ఆత్మహత్యకు కారకులైన డిప్యూటీ తహశీల్దార్ ని తక్షణమే సస్పెండ్ చేసి కేసు నమోదు చేయాలని బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం ప్రవీణ్ భార్య కి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాల్లో,మున్సిపల్ కార్యాలయాల్లో వివిధ శాఖలోకి రెగ్యులేషన్ లో వెళ్లిన పూర్వ వీఆర్ఏలను అగౌరవపరిచినా ఉద్యోగులుగా చూడకపోయినా తమకూ ఆత్మ గౌరవం ఉంటుందని తాము మనుషులమే అన్న విషయాన్ని పైఅధికారులుగుర్తించుకోవాలన్నారు ఒకే కార్యాలయంలో ఉన్న ఉద్యోగులు అందరూ సమాన హక్కులతో కలిగి ఉండాలే తప్ప రెండు వర్గాలుగా ఉండటం వల్లనే ఇలాంటి ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని రాష్ట్రంలో ఇలాంటి చర్యలు పునరావృత్తం కావద్దు అని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో యూసుఫ్ ఇందిరా వెంకటేశ్వర్లు నరసింహారావు ముత్తయ్య సునీల్ మట్టయ్య షేక్ బేగం షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల నియోజకవర్గం నస్పూర్: పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతను కాపాడటం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (రవెన్యూ) సబావత్ మోతిలాల్, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం. సంజీవరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవరాశి మనుగడ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమత్యులతను కాపాడటంలలో మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, భావితరాలకు కాలుష్యం లేని స్వచ్ఛమైన సహజ వాయువు అందించాలని, మొక్కలు

నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు 20 లక్షలు, సింగరేణి సంస్థకు 7 లక్షలు, అటవీ శాఖకు 9 లక్షలు, మున్సిపాలిటీలకు 7.50 లక్షలు, ఇతర శాఖలకు 1 లక్ష మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఆయా శాఖల వారిగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. ఇండ్లలో సైతం మొక్కలు నాటాలని, వర్షపు నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులను ఖండించిన బిజెపి నాయకులు



## వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము....

వనపర్తి: ప్రజా గొంతుక

కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల హామీలు ఇవ్వడం అవి నెరవేర్చక మాట తప్పడం కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న ఎప్పటికీ ఇవే మోసాలు ముందు ఒక మాట ఎలక్షన్లు అయిపోయిన ఇంకో మాట పోతారు నేడు 8 నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిపోయిందని పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము తెలిపారునిరుద్యోగులు సచివాలయం ముట్టడి పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని బిజెపి నాయకులు అరెస్ట్ మాజీ కౌన్సిలర్ సీతారాములు సూగురు రాములు రాయన్న సాగర్ జ్ఞానేశ్వర్ గోవిందు అరవింద్ శివ లను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారుఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయకుండా ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయడం తగదన్నారు.వెంటనే నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఇలాంటి అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని డిమాండ్ చేస్తూ అక్రమ అరెస్టులను బిజెపి పట్టణ కమిటీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారువనపర్తి బిజెపి మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి షుగరు రాము రాయన్నసాగర్ జ్ఞానేశ్వర్ గోవిందు అరవింద్ కడమంచి శివ అరెస్టు చేయడం జరిగింది

# అమరుల త్యాగాలు ఎప్పటికి వృదా కావు



పజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

అమరవీరుల స్ఫూర్తితో పోరాట నిర్వహిస్తామని అమరుల త్యాగాలు ఎన్నటికీ వృధా కావని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా అన్నారు. సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ సభ్యురాలు చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ 16 వార్డు మెంబర్ గోపగోని సుజాత గారి రెండో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ గోపగోని సుజాత గారు వార్డ్ మెంబర్ ఉన్న కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. అదేవిధంగా అమరుల పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని అమరుల త్యాగాలు ఎన్నటికీ వృధా కావని అన్నారు. పేదలపై పెను భారం మోపుతూ ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేసే ప్రభుత్వ వ్యతిరేక విధానాల మీద నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేది కమ్యూనిస్టులు అని ఈ సందర్భంగా తెలిపినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ జిల్లా కమిటీ సభ్యురాలు అవ్వరు రామేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 17వ వార్డు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్,9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్, మున్సిపల్ కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల ధర్మయ్య, నాయకులు బత్తుల లక్ష్మయ్య, అవ్వరు గోవర్ధన్, బత్తుల దాసు, ఉష్కాగుల రమేష్,ఎండి ఖయ్యాం పాషా, ఉష్కాగుల శ్రీను, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రమేష్, మనోజ్ కుమారు తూర్పునూరు మల్లేష్ ఎండీ ఖాసీం, గంట శంకర్ రెడ్డి మహేష్, లక్ష్మయ్య, స్వామి, శంకర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ 20వ వార్డులో అంగన్ వాడి కేంద్రాన్ని

మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంబించారు. అనంతరం అమ్మమాట అంగన్ వాడి బాట కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు. మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో చౌటుప్పల్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు బాటలు వేస్తున్నామని అన్నారు.అన్ని వార్డులను అభివృద్ధి చేయడంతో పాటు వలిగొండ రోడ్డు, చిన్నకొండూరు రోడ్డు పూర్తి చేసి,ప్రతి వార్డులో సీసీ రోడ్డు నిర్మాణాలు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తిచేయడం జరిగింది.ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్,సిడీఎండి శ్రీమతి శైలజ, శోభారాణి,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, దండ అరుణ్ కుమార్, బొడిగె బాలక్రిష్ణ,నాయకులు వార్డు అధ్యక్షుడు ఉడుగు వెంకటేష్,మాజీ ఎంపిపి చిక్క నరసింహ, ఎండి చోటె బాబా, యేజాస్,ఆవుల యేసు, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారినీ

## ఆదుకుంటున్న మున్సిపల్ చైర్మన్

**పజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరిజిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారుగడ్డ 16.వార్డు కోట్ల వెంకయ్య పరమపదించినారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు:వారి పార్థీవదేహాన్నికి పూలు వేసినివాళులర్పించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల యేసు, ఎండి అన్ను బాయ్,ఎండి ఖలీల్, ఎండి యేజాస్, చిలువేరు శ్రీశైలం, మైలారం రాఘవేందర్, రాకేష్ రెడ్డి, వీరమల్ల యాదయ్య, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మరణించిన స్నేహితుని కుటుంబానికి

## అండగా టెన్త్ క్లాస్ విద్యార్థులు

**ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి**



వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో విద్యాభ్యాసం చేసిన టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులు 2003-2004 సంవత్సర క్లాస్మెంట్స్ బ్యాచ్ అందరూ కలిసి స్నేహితులకు సహాయం చేయడంలో ముందుంటున్నారు గుండ్రపల్లి గ్రామానికి చెందిన క్లాస్మెంట్ ,బొంత శ్రీనివాస్, పని ముగించుకొని ఇంటికి వెళు తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో సంవత్సరం క్రితం మరణించారు, వారి కుటుంబం పిల్లలు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండడంతో స్నేహితుని కుటుంబానికి 2003- 2004 పదవతరగతి బ్యాచ్ కి చెందిన మృతుడి కుటుంబానికి అండగా నిలబడి ఆర్థిక సహాయం 30,000 అక్షరాల ముప్పై వేల రూపాయలు, బొంత శ్రీనివాస్ కుమార్తె అశ్లేష, 14 సంవత్సరాలు పేరు మీద పోస్ట్ ఆఫీసులో ఫిక్స్ డిపాజిట్ చేసి స్నేహం విలువను నిరూపించుకున్నారు అంతేకాదు వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు , గతంలో కూడా చాలాసార్లు 2003-2004 ఎస్ ఎస్ సి బ్యాచ్ జెడ్పీ ఎస్ ఎస్ మిత్రులు అందరు కలిసి చనిపోయిన మిత్రుల కుటుంబాలకు మరియు ఆపదలో ఉన్న మిత్రులకు ఆర్థిక సహాయం చేసి అండగా నిలబడ్డారు. స్నేహం అనేది చదువుకున్న రోజుల్లో అయిపోయేది కాదు స్నేహం అనేది బ్రతికున్నంతవరకు తోడుగా కలకలం ఉండేది నిజమైన స్నేహమని ప్రతి కష్ట సుఖంలో ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ జడ్పీఎస్ఎస్ నెక్కొండ ఎస్ ఎస్ సి బ్యాచ్ 2003-04 స్నేహితులు ఆదర్శంగా నిలుస్తున్నారు

## దివ్యాంగుడు యాదగిరికి మూడు చక్రాల ట్రై సైకిల్

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్**
**సంచిత్ గంగ్వార్......**

**వనపర్తి:ప్రజా గొంతుక**



వనపర్తి జిల్లా ప్రజావాణి ఫిర్యాదులనుపరిష్కరించటంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని జిల్లా ఇన్చార్జి కలెక్టర్సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ చిర్ల వెంకటేశ్వర్లు తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రోజు మొత్తం 58 ఫిర్యాదులు వచ్చేయి. పెద్ద గూడెం గ్రామానికి చెందిన బీచుపల్లి తన దివ్యాంగుడు అయిన కుమారుడు యాదగిరికి మూడు చక్రాల వాహనం ఇవ్వాల్సిందిగా అభ్యర్తించగా వెంటనే జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ట్రై సైకిల్ ను అందజేసారు. జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## విడ్కోలు సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్


యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తాళ్ళసింగారం 2,వ వార్డులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో13,సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి సేవలందించినటువంటి కంచర్ల హర్షవర్ధన్ రెడ్డి, రేగట్టే రాజి రెడ్డి బదిలీపై వెలుతున్న సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథి మున్సిపల్ చైర్మన్వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీమతి బత్తుల రాజ్యలక్ష్మి,సుర్వి నరసింహ గౌడ్ దొనకొండ మంజుల , జంపాల కృష్ణ, సుక్క క్రిష్ణ,దొనకొండ కృష్ణ కాంగ్రెస్ అధ్యక్షుడు, నల్ల గణేష్, కొసనం రాకేష్ రెడ్డి,ఊధరి నరసింహ, బత్తుల అంజయ్య,బొంగు రాజు,వెంకటేష్, నందగిరి నరేష్, సుంకరామోని శామ్ ప్రసాద్, నల్ల చంద్ర శేకర్, బత్తుల రాజు, సర్వల్లి నరసింహ బొంగు గణేష్ పాల్గొన్నారు.



## ఆదరణ సేవ ఫౌండేషన్ లో

## అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్







మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో మధిర వాస్తవ్యులు( గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ ) కీర్తిశేషులు తాండ్ర నరసింహారావు నాలుగవ వర్ధంతి సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన నరసింహారావు కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు నరసింహారావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అలాగే పెండ్లి రోజులు పుట్టినరోజులు దశదినకర్మలకు ఎవరైనా వృద్ధులకు అందులకు అన్నదానం చేయదలుచుకుంటే ఈ క్రింది నెంబర్ ను సంప్రదించాలని కోరారు.మధిర రెస్క్యూ టీం. ఆదరణ సేవ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ మాజీ

## వార్డు మెంబర్ అరుణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- సూరారం 129వ డివిజన్ నెహ్రూ నగర్ బీఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ అరుణ, శ్యామల వారి మిత్ర బృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలాన్ హనుమంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఆకర్షతులై కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు దమ్ముని శ్రావణ్ కుమార్, డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ ముదిరాజ్,సురేందర్ రెడ్డి, జగన్ ముదిరాజ్,మధుసూదన్ రెడ్డి,అబ్దుల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ లో అమ్మ మాట

# అంగన్వాడీ బడి బాట కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఐసిడిఎస్ సూర్యాపేట (అర్బన్) సెక్టార్ బాలె%శీ%ల అంగన్వాడి కేంద్రంలో పిల్లలను నమోదు చేయాలనే ఉద్దేశ్యంతో భవితకి పునాది వేయాలనే నినాదంతో గాంధీ నగర్ లో సోమవారం ర్యాలీగా అమ్మ మాట అంగన్వాడి బడి బాట అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక అంగన్వాడీ టీచర్ మీసాల సైదమ్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బడి బాట ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశానుసారంగా నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మీసాల సైదమ్మ, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ అనిత, అంగన్వాడి ఆయా అనూష, ఆశా వర్కర్ లు, గర్భిణులు, తల్లులు, పిల్లలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కూరెల్ల - రాఘవపురం గ్రామల మధ్య, మూసీ ప్రవాహ వాగు పై, బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలి



ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి (ఆత్మకూరు ఎం)

ఆత్మకూర్ (ఎం) మండల పరిధిలో కూరెళ్ళ గ్రామంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ శాఖ ఆధ్వర్యంలో వాగును సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి , మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ నిత్యం రహీంఖాన్ పేట నర్సాపురం మరియు రాఘవపురం గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ మూసీ వాగు నుండి అనేక మంది తమ అవసరాల కోసం ప్రయాణించడం జరుగుతుంది వర్షాకాలంలో వాగులోని నీళ్లు వంతెన పై నుండి పోవడం వలన ప్రజలు తమ రాకపోకలకు అంతరాయం కలుగుతుంది కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని గత ప్రభుత్వం లో ఎంఎల్ఏ కు ,మరియు మంత్రి గారికి పలు సందర్భాల్లో వినతి పత్రం ఇచ్చినప్పటికీ అధికారుల దృష్టి కి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందని ఈ ప్రభుత్వంలో ఉన్నటువంటి ఎంఎల్ఏ మరియు ఎంపీ గారు తక్షణమే స్పందించి ఈ వాగు పై వంతెన నిర్మాణం చేపట్టాలని అలాగే రహీంఖన్ పేట నుండి నర్సాపురం వరకు డబల్ రోడ్ వేయాలని ఈ సందర్భంగా వారు కోరడం జరిగింది ప్రజా సమస్యలన్నింటిపై రాబోయే కాలంలో నిర్వహించే తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలను, ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు , గ్రామ శాఖ కార్యదర్శి తూమ్మలగూడెం యాదయ్య , సిపిఎం నాయకులు, బి. రాములు, బి. ఐలయ్య,రేసు యాది రెడ్డి, పొన్నం రాజామల్లు, ఎం. సత్తయ్య, కె. అంజయ్య, కె. శంకరయ్య, ఎం. భిక్షం,పొన్నం అండాలు,ఎడ్ల నర్సి రెడ్డి, ఎన్. ఉప్పలయ్య బుర్ర రాకేష్, కొంపల్లి గంగయ్య, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వర్షం కోసం గ్రామ దేవతలకు జలాభిషేకం కంగ్టి మండల



ప్రజా గొంతుక న్యూస్

తడ్కల్‌లో వర్షం కోసం గ్రామస్తులు సోమవారం గ్రామా దేవతలకు హనుమాన్లకు జలాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొన్ని రోజులుగా వర్తాలు లేక పంటలు ఎండిపోతున్నాయని, వరాలు లేకపోతే తాము బతికేది కష్టమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు సమృద్ధిగా పడాలని గ్రామదేతలకు జలాభిషేకం చేసినట్లు తెలిపారు.

## కూరెళ్ళ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయుల కు ఘనంగా సన్మానం



ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి (ఆత్మకూర్ ఎం)

ఆత్మకూరు మండల పరిధిలో కూరెళ్ళ గ్రామంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బదిలీ అయిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పాఠశాల తరపున శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మిరియాల దామోదర్ గారు, తాజా మాజీ సర్పంచ్ శ్రీ భాష బోయిన ఉప్పలయ్య గారు, వైస్ ఎంపీపీ శ్రీమతి పద్మ పాపయ్య గారు, కందుల సంతోష్ గారు, ఏఏ పిసి చైర్ పర్సన్ శ్రీమతి భాష బోయిన భారతమ్మ గారు, మాజీ చైర్మన్ అశోక్ గారు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని ఉపాధ్యాయుల సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయిన ఉపాధ్యాయులు కడారి సతీష్ నాతి మల్లేష్, షారాజి బాబు, ఆవుల వెంకటేశ్వర్లు, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అనిత, సునీత మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చదువుకు పేదరికం అడ్డు కాదు

## విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి



పాలవెల్లి రమేష్ హెడ్ కానిస్టేబుల్ హై కోర్టు లైజెన్ ఆఫీసర్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : చదువుకు పేదరికం అడ్డు కాదని విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని పాలవెల్లి రమేష్ హెడ్ కానిస్టేబుల్ హైకోర్టు లైజెన్ ఆఫీసర్ అన్నారు. తను పేదరికం నుండి వచ్చిన వాడిని అని నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థి దశ నుండి ఉన్నత స్థాయికి ఎదిగానని పేదరికం ఏమిటి ఆ బాధ ఏందో నాకు తెలుసు అని అందుకే ఇద్దరు పిల్లలకు సహాయం చేయడం ప్రారంభించిన నేను నా ప్రయాణం వందల మంది పేద విద్యార్థిని,విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఒక నెల జీతం మొత్తం పైచదువు కోసం ఖర్చు పెడతానని అన్నారు.సోమవారం జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లోమాట్లాడుతూ తను పేద విద్యార్థుల చదువుల కోరకు బ్యాగ్ లు, షూస్,సాక్సులు,పెన్నులు, ప్యాడ్ లు, వాటర్ బాటిల్స్ లను,ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలకు, ఆలేటి ఆటం పిల్లలకు, అపూర్వ బధిరుల పాఠశాల పిల్లలకు మొత్తం 53 మంది విద్యార్థిని, విద్యార్థులకు సుమారు డెబ్బై వేల రూపాయలు ఖర్చు చేసి పిల్లలకు పంపిణీ చేశానని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గోలి పద్మ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల బాగుకోసం తన సొంత ఖర్చులతో బ్యాగ్ లు, షూస్,సాక్సులు,పెన్నులు, ప్యాడ్ లు, వాటర్ బాటిల్స్ లను ఇవ్వడానికి ముందుకు వచ్చిన రమేష్ దాన గుణం అభినందనీయమని అన్నారు. కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నీరు రోడ్ల పై పారకుండా చూడాలి



ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అధ్యక్షత నిర్వహించారు. ఈ సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పట్టణంలోని డ్రైనేజ్ కాలువల మురుగునీరు రోడ్ల పై పారకుండా ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. వర్షాకాలంలో ఎదురయ్యే పరిస్థితులను ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేస్తూ పట్టణంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, విద్యుత్తు సరఫరాలో అంతరాయం, రహదారుల పై నీరు నిలవడం, రోడ్ల పై గుంతలు, మ్యాన్‌హోళ్ల మరమ్మతులు, డ్రైనేజ్ పూడికతీత, ఇతరత్రా సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన

# రావుల గిరిధర్.




వనపర్తి: ప్రజా గొంతుక

వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా రావుల గిరిధర్ సోమవారం అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ నుంచి పదవి బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ జిల్లా కు చెందిన గిరిధర్ 2017 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన వారు. గతంలో గురజాల,భైంసా డీఎస్పీగా పని చేశారు. సుల్తాన్ బజార్,గజ్వేల్ ఏసీపీ గా పని చేశారు.మహబూబాబాద్ ఓఎస్ డీ గా, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ, రాచకొండ డీసీపీ,ఎస్ ఓటీగా, ఈస్ట్ జోన్ డీసీపీ గా బాధ్యతలు నిర్వర్ధించారు.జులై 1న వెలువడిన రాష్ట్ర ప్రభుత్వ ఐపీఎస్ బదిలీల ఉత్తర్వుల మేరకు గిరిధర్ వనపర్తి ఎస్పీగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ, చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, వారి భద్రత, రక్షణే ప్రధాన ధ్యేయంగా పని చేస్తూ, భరోసా కలిగే విధంగా పోలీసింగ్‌ఉంటుందన్నారు .శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా, చట్ట వ్యతిరేక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా సోదర పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు.

# వలిగొండలో వాహన తనిఖీలు



వలిగొండ జులై 15 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై వలిగొండ మండల ఎస్సై డి.మహేందర్ తమ పోలీసు సిబ్బందితో సోమవారం రోజున వాహన తనిఖీలు చేపట్టారు వాహన. తనిఖీలలో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలను మైనర్లకు వాహనాలు ఇవ్వటం నేరం అని పలు వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

## రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ ను సన్మానించిన ఎలగందుల శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ /యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గా డాక్టర్ రియాజ్ బాధ్యతలు స్వీకరిస్తున్న శుభ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ పార్ట్ టైం స్వీపర్ల అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . పార్ట్ టైం స్వీపర్లను పూర్తి స్థాయిలో మా సేవలను వినియోగించుకొని గ్రంథాలయ ఉద్యోగులుగా పర్మినెంట్ చేయాలని కోరారు .



## శివాలయం గుడి నిర్మాణానికి 11,000 వేలు విరాళం



మాజీ సర్పంచ్ జానకిరామ్ చౌహన్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం గుడి నిర్మాణానికి బీజేపీ జిల్లా నాయకులు,స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ చౌహన్11వేల రూపాయలు, 30 సిమెంట్ బస్తాలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన దేవాలయ నిర్మాణానికి గ్రామంలోని పెద్దలు ప్రతి ఒక్కరు పూనుకొని ముందుకు వచ్చి సముచితంగా గుడి నిర్మాణంలో భాగస్వాములు కావడం గర్వంగా ఉందని అన్నారు.అదేవిధంగా ఈ గుడి నిర్మాణానికి ఎల్లప్పుడూ నా వంతు సహకారాలు అందిస్థానని అన్నారు.గతంలో కూడా ప్యాటగడ్డ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి గుడి నిర్మానికి కూడా 25 వేలు విరాళం అందించడం జరిగిందని తెలిపారు.ఈ గ్రామంలోని గుడి పునర్నిర్మాణానికి నా వంతు సహకారాలు ఇకముందు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు సుంకరి వినోద్, చంద్రకాంత్,ఉడికే ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



వర్షాకాలంలో అంటువ్యాధులు రాకుండా ప్రజలు ముందు జాగ్రత్త పాటించాలి
జిల్లా రజక సంఘం కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని . ఈ గ్రామ ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా రజక సంఘం కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా ముందు జాగ్రత్తగా గ్రామ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటు వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని చెత్తా, చెదారాలు గ్రామపంచాయతీ నుండి ఇచ్చిన చెత్త డబ్బులలో వేసి గ్రామ పంచాయతీ కార్మికులకు అందించాలని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా లేకపోతే జ్వరం,మలేరియా,డెంగు వంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ముఖ్యంగా ఇంటి దగ్గర ఉండే కుండలలో,పాత టైర్లలో నీరు నిల్వ ఉంచకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.

## శ్రీ సంతోషి మాత దేవాలయం లో ఘనంగా వారాహి నవరాత్రోత్సవములు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఆషాడ మాసం ప్రారంభం మొదలుకొని సోమవారంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయం లో నవరాత్రి ఉత్సవములు ఘనంగా ఘనంగా నిర్వహించుకొని ముగింపు కార్యక్రమం పలికారు. దేవాలయ అర్చకులు భట్టరం వంశీ కృష్ణ శర్మ వారాహి నవరాత్రులు ముగింపు సందర్భంగా శ్రీ వారాహి మాత ఉత్సవ విగ్రహమునకు పంచామృత అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి షోడోపచార పూజలు నిర్వహించారు. మహిళలతో సామూహిక కుంకుమార్చన లు నిర్వహించి, శ్రీ వారాహి మాత బీజాక్షరాలతో హెూమం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన పూజలు అమ్మవారికి ఒడి బియ్యం పోసి మంగళహారతులు పాడి ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు.సప్త మాతృకలో ఒకరైన శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు మొట్ట మొదటిసారిగా శ్రీ సంతోషిమాత దేవాలయంలో చేపట్టడంతో గత తొమ్మిది రోజులుగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటూ చివరి రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి టెంకాయలు చీరలు, రవికలు మొక్కులుగా చెల్లించుకున్నారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈనెల 17న తొలి ఏకాదశి పూజలుఈనెల 17 తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ సంతోషిమాత దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 108 కలశములతో పంచామృత అభిషేకం నిర్వహించనున్నట్లు దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్ల పల్లి మురళీధర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు సామూహికముగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి భక్తులందరికీ అన్న ప్రసాదం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అడిగిన వెంటనే కోర్కెలు తీర్చే బోలా శంకరుడు శ్రీ సత్యసాంబశివ స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సోమ శ్రీశైలం బెలిదేఅశోక్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య , యమా వెంకటేశ్వర్లు బ్రాహ్మ0డ్లపల్లి దేవిదత్తు నూక రవిశంకర్ బ్రాహ్మ0డ్లపల్లి శివప్రసాద్, ప్రొద్దుటూరు నాగప్రసాద్, పులిగిల్ల శ్రీనివాస్, వెంకన్న ,ఉప్పల రమేష్, భవాని ,శివ పార్వతి ,మంగ, రజిని ,విజయలక్ష్మి ,సూర్య కళ ,పద్మ ,కవిత, నీరజ నీలిమ కనకరత్నం ,జగదీశ్వరి , బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

ప్రజాగొంతుక న్యూస్, సూర్యాపేట: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని 45 వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 45వార్డు లో లయన్స్ క్లబ్ఆఫ్ సూర్యాపేట, లైన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఆద్వర్యంలో మహిళలకు ఉచితంగా ఏర్పాటుచేసిన మగ్గం వర్క్ శిక్షణను ప్రారంబించి మాట్లాడారు. మహిళలు స్వయం శక్తితో ఏదిగి తమ కుటుంబాలకు ఆసరాగా నిలవాలన్నారు. ఉచిత మగ్గం వర్క్‌ను సద్వినియోగం చేసుకాని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. మగ్గం వర్క్ నైపుణ్యంతో ఉపాదితో పాటు తమలో ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు కొండపల్లి లక్ష్మారెడ్డి, ఎండి ఫిరోజ్, ఇరిగి కోటేశ్వరి, బీరవోలు హైమావతి, ముప్పారపు విద్యాసాగర్, బిక్షం, సందీప్, అనిల్,మగ్గం వర్క్ శిక్షకులు రుచితా, రేణుక, గన్నా నాగ్యశ్రీ, మహిళలు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ బేధాని కాన్వెంట్ విద్యాలయ పాఠశాలలో ఇన్వెస్ట్ చర్స్ కార్యక్రమం



ప్రజాగొంతుక న్యూస్ నాగారం

మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి సమీపంలో ఉన్న సెయింట్ మేరీస్ బేధాని కాన్వెంట్ విద్యాలయ పాఠశాలలో జరిగిన ఇన్వెస్ట్ చర్స్ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ బ్రిజిత, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సుఫల, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంకర్ లూకీ, ఫాదర్ సీజ మాత్య పాల్గొన్నారు, వారిని ఎన్ సి సి బృందం ఆహ్వానించింది, శంకర్ టాకి ప్రసంగిస్తూ.. నాగారం ప్రాంతంలో నడుపుతున్న ఈ పాఠశాల మంచి చదువును అందిస్తున్నందుకు అభినందిస్తున్నారని, అలాగే ఫాదర్ సీజ మాత్య ప్రసంగిస్తూ.. నాటి ఆశ్రమాలలో ఉండే క్రమశిక్షణను చదువును ఈనాడు ఇక్కడ కనిపిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపు పొందిన వారికి బహుమతులులను అందజేయడం జరిగింది, పాఠశాల కెప్టెన్సీని ఎన్నుకొని వారికి బ్యాచులను అందజేశారు.

## తమ తోటి స్నేహితుని కుటుంబానిక అండగా నిలిచిన స్నేహ బృందం



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

కరీంనగర్ జిల్లాలో 2007-08 బ్యాచ్ పోలీస్ మిత్రుల ఆర్థిక సహాయం. జమ్మికుంట పట్టణానికి చెందిన తుమ్మల కుమారస్వామి 2007బి08 బ్యాచ్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయ్యాడు 17 సంవత్సరాలు వారి మిత్రులతో కలిసి మెలిసి ఉండేవాడు అకస్మాత్తుగా అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడం జరిగింది.వారి కుటుంబానికి మిత్రులందరు కలిసి అండగా ఉండాలని ఉద్దేశంతో వారి కుటుంబానికి 1,20,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కుమారస్వామి వారి మిత్రులందరితో కలిసి ఉన్న జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆవేదనకు లోనయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుడు తమను వదిలి వెళ్ళడం బాధాకర విషయం అని, వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. తుమ్మల కుమార స్వామి కుటుంబానికి కొంత ఆర్థిక భరోసాని కల్పించడం మా బాధ్యత అని చెప్పడం జరిగింది.వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రానున్న రోజులలో కూడా వారి కుటుంబానికి అండగా నిలుస్తామని అన్నారు. ఈ సందర్భంగా "అన్ని బంధాల కన్నా స్నేహబంధమే గొప్పది అని " రుజువు చేశారు వారి మిత్రులు. ఈ కార్యక్రమంలో 2007-08 బ్యాచ్ మేట్స్, స్థానిక స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున డెయిరీ యాజమాని ఆస్తులపై ఐటి అధికారులు విచారణ చేపట్టాలి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్
ప్రభాకర్ రావు ఆస్తుల పై ఐటీ జాయింట్ కమిషనర్ కు ఫిర్యాదు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



హుజురాబాద్ లోని పాల డెయిరీ యాజమాని ఆస్తులపై ఐటి అధికారులు దాడులు చేసి విచారణ చేపట్టాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రభాకర్ రావు ఆస్తుల పై ఐటీ జాయింట్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు సంపత్ తెలిపారు. నాగార్జున డైరీ, గణపతి సీడ్స్ అధినేత ఐటీ ఎగవేస్తూ అక్రమ ఆస్తులు సంపాదించారని వెంటనే ఆయన ఆస్తులపై ఐటి అధికారులు మెరుపు దాడులు చేయాలన్నారు. ఆయన పాల డైరీలో స్వచ్ఛమైన పాలు అమ్మడం లేదని పాల పొడితో తయారుచేసిన పాలను అమ్ముతూ వేలమంది ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ పాల పొడితో పాలను తయారు చేస్తూ కోట్ల రూపాయలు అక్రమ ఆస్తులు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ప్రభాకర్ రావు అక్రమ ఆస్తుల తో తప్పుడు లెక్కలు చేస్తూ ఐటి ఎగవేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన తోపాటు ఆయన కుటుంబ సభ్యుల ఇళ్లను కూడా సోదా చేస్తే కోట్ల రూపాయల అక్రమ ఆస్తులు బయటపడతాయని పేర్కొన్నారు.

## గ్రామీణ వైద్యుల నూతన కమిటీ అధ్యక్షులుగా గట్టు సుధాకర్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం గ్రామీణ వైద్యుల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. సోమవారం రోజున చౌటుప్పల మండల గ్రామీణ వైద్యులు అందరూ సమావేశమై ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. చౌటుప్పల్ మండలం గ్రామీణ వైద్యుల నూతన కమిటీ అధ్యక్షునిని మరియు కార్యవర్గం సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి గ్రామీణ వైద్యుల జిల్లా, జోనల్ మరియు మండలసంబంధించిన టువంటి కమిటీ అధ్యక్షులు కార్యవర్గం సభ్యులు ఈ యొక్క సమావేశానికి హాజరు కావడం జరిగినది. అదేవిధంగా గ్రామీణ వైద్య అందరూ కూడా హాజరై యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.చౌటుప్పల్ మండలం డి నాగవరం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు గట్టు సుధాకర్ ను అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగినది .అదేవిధంగా ఉపాధ్యక్షులుగా మైలారం రాజును అదే విధంగా ప్రధాన కార్యదర్శిగా కొంగరి ప్రసాదును, కోశాధికారిగా భాస్కర్ ను ఎన్నుకోవడం జరిగినది.గౌరవ అధ్యక్షులుగా పసుల యాదయ్య,గంగపురం సత్యనారాయణ నిమ్మల యాదగిరి ,కృష్ణయ్య, సాతిరి శ్రీధర్,మరియు సంఘం సభ్యులు గా మంత్రి యాదగిరి, దుస్స నరేందర్,మైలారం ఉదయ్,గట్టు మల్లేశ్, మైలారం కృష్ణ, తదితరులను ఎన్నుకోవడం జరిగినది.

## ఎర్రుపాలెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేసులో గుండ్ల రత్నబాబు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన గుండ్ల రత్నబాబు తన తాత ముత్తాతలు నుండి వంశపారం పర్యంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఎల్లవేళల పార్టీకి అందుబాటులో ఉంటున్నారు. రత్నబాబు అయితే బాగుంటుంది అనే అభిప్రాయం సత్వర వ్యక్తం అవుతుంది కావున దయచేసి పెద్దలు భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు డాక్టర్ కోటా రాంబాబు మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి రత్నబాబు పేరును పరిగణం లోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్ కు నూతన భవనాన్ని

# ఏర్పాటు చేయాలి...



జిల్లాల ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బాలుర ఎస్సీ కళాశాల హాస్టల్ కు నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ,, సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్ భవనం శిథిల వ్యవస్థలో ఉంది మరి గతంలో చూసుకున్నట్లయితే ఆ భవనంలో ప్రీ మెట్రిక్ హాస్టల్ ను నడిపించారు అప్పుడు ఉన్నటువంటి విద్యార్థులకు నిద్రిస్తున్న సమయంలో పైనున్న పెచ్చులు ఊడిపడడంతో విద్యార్థులు గాయాల పాలవ్వడం జరిగింది. అప్పుడున్నటువంటి అధికారులు ఎవరూ కూడా పట్టించుకోనటువంటి పరిస్థితిలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా మేము ఆ యొక్క విద్యార్థిని ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించిన సంఘటనలు కూడా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా ఏర్పడ్డ దగ్గర నుండి ఎస్సీ కళాశాల హాస్టల్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పోరాట ఫలితంగా ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్ ను సాధించుకోవడం జరిగింది. అదే భవనంలో మళ్లీ ఈ యొక్క హాస్టల్ ను కొనసాగించడం వల్ల దూర ప్రాంతాల నుండి చదువుకోవడం కోసం వచ్చినటువంటి విద్యార్థులకు ఆ యొక్క హాస్టల్ భవనాన్ని చూడగానే నిరుత్సాహంగా చదువులను ఆపేసి మళ్లీ తిరిగి యధావిధిగా వారి యొక్క ప్రాంతాల్లోకి వెళ్ళిపోతున్నటువంటి పరిస్థితి కూడా కనబడుతుంది. ఆ యొక్క భవనంలో పైనుండి హెచ్చులు ఊడిపెడుతుంటే ఎప్పుడు కుప్పకూలుతుందో కూడా తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ భయాందోళనలతో ఎవరికి చెప్పుకోలేని పరిస్థితుల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయంపై ఇక్కడున్నటువంటి ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు పాలకులు ఎవరూ కూడా ఈ సమస్యను పట్టించుకున్నటువంటి పరిస్థితి ఉంది. మరి ఇప్పటికైనా ఈ సమస్యను గుర్తించి విద్యార్థులకు ఎస్సీ బాలుర కాలేజీ హాస్టల్ కోసం నూతన భవనాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో భవిష్యత్తు ఉద్యమాలకు కూడా పిలుపునిస్తామని చెప్పి ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు గద్దల సిద్ధార్థ నాయకులు రాహుల్, రాజు, తదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు...



అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేస్తూ, నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని, యువత డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్ష రద్దు చేయాలనడం హాస్యాస్పదం



డిసిసి ఉపాధ్యక్షులు కాశన్న యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రతిపక్ష పార్టీలు నిరుద్యోగుల్లో ఆత్మస్థర్యం నింపాల్సింది పోయి వారిని అయోమయానికి గురి చేస్తున్నాయని డిసిసి ఉపాధ్యక్షులు కాశన్న యాదవ్ మండిపడ్డారు. సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా బీఆర్ఎస్ బుద్ధి మారడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా రెండుసార్లు నిర్వహించాల్సిన టెట్ పరీక్షను నాలుగేళ్లకు ఒకసారి నిర్వహించి నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. వాళ్ళు చేయని పని కాంగ్రెస్ సర్కార్ చేస్తున్నందుకు సంతోష పడాల్సింది పోయి నిరుద్యోగులను ఆందోళన గురి చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ క్యాలెండర్ అమలు చేయడం తో పాటు ప్రైవేట్ సెక్టార్ లో సైతం నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు అయిన తర్వాత 30 వేల మంది నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. మరోవైపు గ్రూప్ -1 ప్రిలిమ్స్ పూర్తి చేశామని గ్రూప్ 2 పరీక్షలు సైతం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేసారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నోటిఫికేషన్ కు అనుగుణంగా పరీక్షలు నిర్వహించాలని మార్పులు చే స్తే న్యాయ స్థానం జోక్యం చేసుకుంటుందన్నారు. జులై 18 నుండి డీఎస్సీ పరీక్ష ప్రారంభం అవుతుందని ఇప్పటికే హాల్ టికెట్స్ సైతం డౌన్లోడ్ చేసుకొని పరీక్ష రాసేందుకు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అలాంటిది ఇప్పుడు డీఎస్సీ పరీక్ష రద్దు చేయాలనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏలేటి మహిపాల్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి ను హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఆఫీసు లో కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి సోమవారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ షేర్ నర్సారెడ్డి ,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శశిందర్ రెడ్డి ,మెట్ పల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మెట్ పల్లి మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించాలి:: అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ.



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్,ములుగు.

ములుగు జులై 15:ప్రజావాణి ఫిర్యాదులను అధికారులు వెంట వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించా ల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తొ కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్లో పెట్టవద్దని, వారం వారం ఫిర్యాదులు పరిష్కరిం చుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో రెవిన్యూ శాఖకు సంబంధించినవి 34, పింఛన్లకు సంబంధించినవి 6, 2 బి హెచ్ కే సంబంధించినవి 8, ఇతర శాఖలకు సంబంధించినవి 27 మొత్తం 75 ఫిర్యాదులు వచ్చాయి. వీటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిసీ ఎస్ ఓ రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, ఎల్ డి ఎం రాజ్ కుమార్, సి పి ఓ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, ఇతర అధికారులు, తహసీల్దార్లు , ఎం పి డి ఓ లు, ఎంపి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## ది అడ్వకేట్ సహకార గృహ నిర్మాణ సంఘం ఎన్నికలు...



ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా :

రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ హైదరాబాదు సూచన మేరకు ది అడ్వకేట్ సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ కరీంనగర్ కు జులై 23న పాలక మండలి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి ఏ కరణ్ కుమార్ తెలిపారు. రహస్య బ్యాలెట్ పద్ధతి ద్వారా జరిగే ఈ ఎన్నికల్లో ఎస్ సి/ఎస్ టి క్యాటగిరి లో 01, మహిళ క్యాటగిరి లో 02, ఓపెన్ క్యాటగిరి లో 06 , మొత్తం 09 డైరక్టర్ లకు గాను జరిగే ఎన్నికలకు గాను డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ న్యాయ సేవ సదన్ భవనం, కరీంనగర్ లో ఈ నెల 13, 15, 16 వరకు నామినేషన్లు, 17 న పరిశీలన, 18 నామినేషన్ జాబితా ప్రకటన, డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ న్యాయ సేవ సదన్ భవనం, కరీంనగర్ లో 23 న పోలింగ్, అదే రోజు లెక్కింపు, ఫలితాల ప్రకటన చేస్తామని, ఈ ఎన్నికలలో 341 మంది న్యాయ వాదులు మాత్రమే ఓటు హక్కు కల్గి ఉన్నారని, ఓటు వెయ్యటానికి వచ్చేవారు ఏదైనా గుర్తింపు కార్డు తెచ్చుకోవాలని కోరారు.

## తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డికి కోరుట్ల కాంగ్రెస్ నేతల సన్మానం



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకేట అన్వేష్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ గా హైదరాబాద్ లోని హకా భవన్ లో సోమవారంనాడు పదవి భాద్యతలు చేపట్టిన సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విత్తనాభివృద్ధి సంస్థకు జీవం పోసి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి, మెట్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఏలేటి శశింధర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పిడుగు తిరుపతిరెడ్డి, తోట సంతోష్, అల్లూరి సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఫోటో : ఆర్థిక సాయం అందజేస్తున్న వేముల నాదం గౌడ్

మాద్గుల ప్రజాగొంతుక ప్రతినిధి : మాద్గుల మండలం నల్లవారి పల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి శ్రీశైలం కుమారుడు జనీశ్వర్ అనారోగ్యం తో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు,%జుఇ% - ఎంపీటీసీ పీర్జాదిగూడ,తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు వేముల నాదం గౌడ్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

